# కథ పెత్తనం

మల్లీశ్వరి

**అతనెంత గొప్ప సాహసి!!!...**

**ఈ వివక్షాపూరిత సమాజానికి ఎదురొడ్డి నిలిచిన వీరుడూ!!!...**

**'నేను దళితుడినే... యిక నుంచీ చరిత్రని నేను రాస్తానన్న' మేరునగధీరుడూ!!!...**

**ముళ్ళ కంపల్లాంటి ఆంక్షలను తొలగించుకుంటూ మాకు తోవని నిర్దేశిస్తూ తానూ రివ్వున దూసుకుపోతున్న శూరుడూ!!!...**

**అతను... నా ప్రేమికుడు... నా జీవన సహచరుడు... నా సర్వస్వం.... అతని మీదా ఈ ఆరోపణలు!!!...'**

**అయోమయంగా పేపర్ వంక చూస్తుండిపోయాను.**

'వీడివోను లైంగిక వేధింపులకి గురి చేస్తున్న జిల్లా వున్నతాధికారి' హెడ్డింగ్ సత్యరాజు ఫోటో.... కింద మాటర్... ఒకటికి పదిసార్లు చదివినా అది జీర్ణించుకోవడం నా వల్ల కావడం లేదు...

వరండాలోంచి లేచి లోపలికి వచ్చాను... అపుడే అతను నిద్ర లేచాడు. నన్ను చూసి నిర్మలంగా నవ్వాడు.

ఇదెలా సాధ్యం?... తప్పు చేస్తే యిలాంటి నవ్వు నవ్వగలడా?... "యింత పొద్దున్నే లేచావ్?... ఈరోజు మీ స్కూలు శెలవేగా... కాసేపు పడుకోకపోయావా?..." అన్నాడు.

నేనేం మాట్లాడలేదు. అతని ఎదురుగా నిలబడి దిగులుగా అతనివంకే చూశాను.

"ఏమైంది?..." అడిగాడు.

పేపర్ చూపించాను. హెడ్డింగ్ చూడగానే నొసలు ముడివేశాడు. మాటర్ అంతా చదివాక 'మాటువేసిన పెద్దపులి తనమీదే దాడి జరిగినపుడు ఎంత అసహనంగా వుంటుందో' అలా కనిపించాడు.

నా గుండె గుభేల్ మంది. మరిందాకటి నవ్వు?... నా మీది ప్రేమతోనా?... మరి ఈ భావం... ఈ అసహనం....

అతను గబగబ ఫోన్ దగ్గరికి నడిచాడు. ఈలోపు అదే మోగింది. అతను రిసీవర్ ఎత్తి అటువైపు వాళ్ళని లైన్లో వుండమని నా వైపు తిరిగి "ప్లీజ్" అన్నాడు.

నాకిది అలవాటే!... అతని కాన్ఫిడెన్షియల్ విషయాల్లో నేనెపుడూ కల్పించుకోలేదు.... కానీ.... కానీ.... యిదేరకమయిన కాన్ఫిడెన్షియల్??...

నేను బెడ్‌రూంలోకి నడిచి మంచం అంచున బొమ్మలా కూర్చున్నాను. పెళ్ళయి రెండేళ్ళయినా కాలేదు... యింతలోనే తన సంసారంలోకి ఓ సమస్య పెను సవాలై ప్రవేశిస్తుందని వూహించలేదు.

అసలు ఎలాంటి ప్రేమికుడు సత్య రాజు!!!...

వెన్నెలని దోసిళ్ళతో తాగుతున్నంత హాయిగా వుండేది కదా అతని సమక్షం...

పిల్లగాలి సుతారంగా స్పృశించినట్లుండేవి కదా అతని చూపులు... అరవిచ్చిన పూలంత స్వచ్ఛంగా వుండేవి కదా అతని నవ్వులు...

కొంచెం దూరంలో హాల్లో పచార్లు చేస్తూ సెల్‌ఫోన్లో మాట్లాడుతున్నాడు సత్యరాజు. భగభగమండుతున్న అగ్నిగుండంలా వున్నాడు. అచ్చం తమ చిన్నప్పటి 'సత్తిగాడి'లా కుతకుతా వుడుకుతున్నాడు.

అదుగో! ఫోన్ ఆఫ్ చేసి బెడ్‌రూం వైపు వస్తున్నాడు.... ఇపుడతని మొహం... అంతలోనే నిర్మలంగా... ఇదంతా ప్రేమా?... ముసుగా?... అవసరమా?... ఏంటా కారణం?...


"సరోజా!... నేను ఆఫీసుకి వెళ్ళొస్తాను..." చాలా మామూలుగా చెప్పాడు.... నేనూ అలా వుండటానికే ప్రయత్నిస్తూ...

"అసలు సమస్య ఏంటి?..." శాంతంగానే అడిగాను.

"ఆ విషయం నీకు అనవసరం సరోజా... నువ్విందులో తల దూర్చకు..." మెల్లగానే అయినా స్థిరంగా అన్నాడు.

"ఇది నా వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తోందికదా! నాకెలా అనవసరమయింది?..." నా కంఠంలో తొంగిచూసిన ఆ కాస్త పదునుకే అతని మనసు విలవిల్లాడటం మొహంలో కనిపించింది... కానీ వెంటనే తను కష్టపడి సాధించిన దర్పాన్ని ప్రదర్శించాడు.


"నువ్వు... ఆడదానివి... నీకు ఈ రాజకీయాలేమీ తెలీవు... నేను చెప్పినా నీకు అర్థంకాదు...యిలాంటివి ఎలా టాకిల్ చెయ్యాలో నాకు బాగా తెలుసు... నువ్వు కల్పించుకోకు..." చెప్పి బయటికి నడిచాడు.



నివ్వెరపోయి చూస్తుండిపోయాను.... యిలా నివ్వెరపోవడం నాకు కొత్తయితే కదా! చిన్నపుడు పెదకమ్మోరింట్లో వుదయం నుండీ సాయంత్రం వరకూ పనిచేసి యింటికి వచ్చాక రాత్రి వుడుకుడుకు అన్నం కూడా వండి పెట్టకపోతే అయ్య, అన్న తిట్టే తిట్లు విని నిర్ఘాంతపోయేది....

పొలంలో కూలికి పోయి అందరం సమానంగా పని చేసినా ఆడ కూలీలకి, మగ కూలీలకి వేర్వేరు కూలి రేట్లు యివ్వడం చూసి నిశ్చేష్టురాలయ్యేది.

పగలు పనిచేస్తూ వుండి రాత్రి సత్య రాజు దగ్గరికి చదువుకోసం వెళ్ళినపుడు యిద్దరికి రంకు గట్టి గూడెం పెద్ద తన అయ్యని మాత్రమే తప్పు కట్టమన్నాడు. అదేంటని సత్య రాజు ఎదురుతిరిగితే 'యవ్వారాలు నడిపే గుడిసేటిబుద్ధి ఆడముండలకే



పదిహేడేళ్ళ తెలిసీ తెలియని వయసులో హేమలతని పొరపాటున బస్‌లో తాకానని చెప్పి వూళ్ళో రైతులందరూ నన్ను పొలాల్లోకి లాక్కొచ్చి చావబాదుతుంటే ప్రాణాలు కాపాడుకోవడం కోసం చేలగట్లకి అడ్డంబడి పరుగులు తీసాను... వెంటాడి మరీ కొట్టారు. తలకి అడ్డు పెట్టుకున్న చేతులవేళ్ళు విరిగిపోయాయి..." మధ్యందిన మార్తాండుడిలా వున్న అతను తన కుడిచేతిని చూసుకున్నాడు. చిటికెనవేలు వంకర తిరిగిపోయి వుంది.

వుంటదని ఏదో శాత్రంలో వుందంటగా... పంతులోరు సెప్పింది యినలేదా?" అని గూడెంపెద్ద వాదించడం విని నిరుత్తరురాలయింది.

ఇవన్నీ ఓ ఎత్తు... యిందాక సత్యరాజు అన్నమాట ఓ ఎత్తు... "నువ్వు బాగా చదువుకుంటే నీ కాళ్ళ మీద నువ్వు నిలబడొచ్చు.... అపుడు నిన్నెవరూ అవమానించరు... నువ్వు స్వతంత్రంగా బతకొచ్చు' అని సత్యరాజు చెపితేనే కదా కళ్ళముందు కనిపిస్తున్న కాంతి పుంజాన్ని... ఆస్వేచ్ఛను అందుకోవడంకోసం పడరాని పాట్లు పడింది.

అతను కూడా అడుగడుగున ఎదురయిన ఆటంకాలనీ, అవమానాలనీ ఎలా ఎదుర్కొన్నాడో తనకి తెలీదా?.. అతను ప్రయాణించిన దారిలో ఎన్ని గాయాలో తనకి తెలీదా?.. అతను సాధించిన ప్రతి విజ యం వెనుకా ఎన్ని అపజయాలో తనకి తెలీదా?...

ఎక్కడ అవమానింపబడ్డాడో అక్కడల్లా ప్రశ్నించిన సత్యరాజు... ఎక్కడ శతాబ్దాల తరబడీ హక్కులు సమాధి అయ్యాయో అక్కడ ఆశల చిగుర్లు మొలకెత్తిస్తున్న సత్యరాజు...

ఎక్కడ అంటరానివాళ్ళని... వాళ్ళని వూరి చివరకు గెంటారో వాళ్ళ మధ్యే జీవిస్తూ వాళ్ళని అక్కున చేర్చుకున్న జిల్లా వున్నతాధికారి సత్యరాజు... ఆ సత్యరాజూ... ఈ సత్యరాజూ ఒకరేనా???....

వూహూ... ముమ్మాటికి కాదు...

'నువ్వు ఆడదానివి... నీకు రాజకీయాలు తెలీవన్న సత్యరాజు ఈ మధ్యే అపుడపుడూ తొంగి చూస్తున్నాడు... తన చిన్నప్పటి నుంచీ అతను తనకి తెలుసు... అపుడెపుడూ యిలా లేడు... కానీ... ఈ మధ్యే... కొత్తగా...

అతను ఒకో మెట్టు ఎక్కుతున్నకొద్దీ మరోవైపు దిగుతున్నట్లు కన్పిస్తోంది... తన భావాలని సంకుచితం చేసుకుంటున్నాడా?... దిగులుగా వుండటంతో ఆ రోజంతా పరధ్యానంగానే గడిచింది.

రాత్రి పన్నెండింటికి అలిసిపోయి వచ్చాడతను... అపుడేం మాట్లాడను? మౌనంగా భోజనం ముగించాడు. నేను వంటగది సర్దుతుంటే దగ్గరగా వచ్చి కౌగిలించుకున్నాడు.

"బాగా అలిసిపోయాను... అయాంసారీ!... రేపు మాట్లాడుకుందాం..." మెడదగ్గర అతని పెదవుల కదలిక ఆగింది... నేనలాగే నిల్చున్నాను... తేరుకుని బెడ్‌రూంకి వచ్చేసరికి గాఢమయిన నిద్రలో అతను... కాళ్ళు నొప్పి పుట్టేవరకూ అలాగే నిల్చుని అతని వంక చూశాను...

అతనికి నా మీద కాక వేరెవరి మీదో మోహం కలిగిందేమోనన్న భయం, బాధ నాకు లేవు... కానీ ఆడవాళ్ళంటే తేలిక అభిప్రాయం వున్నట్లు కనపడుతున్న తన సత్యరాజు... వాళ్ళని లైంగికంగా హింసించేంత స్థాయికి దిగజారాడా? అన్నదే బాధ....

తెల్లారింది...

"నువ్వు దేనికీ టెన్షన్ పడకు...అన్నీ అవే సర్దుకుంటాయి. స్కూల్లో యిబ్బందిగా వుంటుందనుకుంటే ఓ వారం శెలవు పెట్టు..." తెల్లారాక అతను అన్నాడు...

"నేనేం తప్పు చేశానని?..."సూటిగా అడిగాను. అతని మొహం కళ తప్పింది.

"నీ యిష్టం..." విసురుగా చెప్పి వెళ్ళిపోయాడు.

పేపర్లలో, టి.వీ. ఛానల్స్‌లో రకరకాల వార్తా కథనాలు... గూడెంలో, వూళ్ళో, స్కూల్లో, టౌన్లో, రాష్ట్రంలో నలుమూలల వున్న పరిచయస్థుల పరామర్శల నుంచి తేలిందేంటంటే "పెళ్ళాం ఆకట్టుకో లేకపోతే మొగుడు యిలాగే కట్టు తప్పుతాడని"

అసలు తనకీ, సత్యరాజుకీ మధ్య నున్న అనుబంధపు పునాది ఈ ఆకట్టుకోడాల మీదో, వ్యామోహాల మీదో లేదు కదా! మరెందుకు యిలా బీటలు వారుతుందన్న భయం???

తను యింకో కోణంలో కూడా ఆలోచించాలి. సత్యరాజు ఒకమ్మాయిని వేధింపులకి గురిచేశాడా? ఆ అమ్మాయి పరిస్థితి ఏంటి? అసలు ఈ ఆరోపణలు నిజమేనా? యిందులో రాజకీయం వుందా? తను ఆడది కాబట్టి తనకి రాజకీయం తెలీదని సత్యరాజు అన్నాడు... మరి ఆమె... హేమలత.... తను కూడా ఆడదేగా! ఆమెకి మాత్రం రాజకీయం ఏం తెలుసు?

సత్యరాజూ తనూ యిద్దరం... హేమలత వాళ్ళింట్లో పనిచేసిన వాళ్ళే!... అప్పటి కష్టాల్ని మర్చిపోలేక యిలా చేస్తున్నాడా?...

అతను మనసు విప్పక పోవడంతో వూహలు రకరకాల దారులు వెతుక్కుంటున్నాయి.

పేపర్లో ఆరోపణలు వచ్చిన నాలుగో రోజు రాత్రి పదింటికి అతను యింటికి రాగానే మళ్ళీ అడిగాను.

"అవన్నీ నిజమేనా?...."

దవడలు బిగించి కోపాన్ని ఆపుకుంటున్నాడు...

"నిజమేనా? చెప్పు..."

"..................."

దగ్గరగా వెళ్ళి చెయ్యి పట్టుకుని...

"నాకు తెలియాలి..." గట్టిగా అడిగాను....

అతను నా చేతిని విసిరికొట్టాడు....

"నిజమే!... నువ్వు మరీ ఎక్కువ ఫీలవకు... వందల ఏళ్ళనుం మనం పడ్డ బాధల ముందు యిదో లెక్క కాదు... వాళ్ళకీ తెలియాలి... వాళ్ళు తెలుసుకోలేకపోతే తెలియజెప్పాలి... అదే చేశాను.. చాలా... యిక వెళ్ళి పడుకో!..." బెడ్‌రూం వైపు చేయి చూపిం చెప్పాడు.

మతి పోయిన దానిలా చూస్తుండిపోయాను... మాట్లాడిన ఒకో మాటా... ఆ నిర్భయత్వం నన్ను నిర్ఘాంతపరిచాయి....

శతాబ్దాల వేదన రోదనలను అతను అపసవ్యంగా తన భుజా మీదకి ఎత్తుకుంటున్నాడా?... అప్పటి పగలకి యిపుడు ప్రతీకారాని చెల్లించాలనుకుంటున్నాడా? ఈ క్రమంలో అతను తనకో అనుబంధంవుందనీ ఆ హృదయాన్ని


## తలకిందులు



శ్రీరామ్: మమ్మీ! తొందరగా రా! నాన్న షూలేసుల వరకు బురదలో కూరుకు పోయారు.

తల్లి: ఏం ఫర్వాలేదులే! షూకే కదా బురద అంటుకున్నది. నెమ్మదిగా నడిచి వచ్చి కడుక్కుంటారులే.

శ్రీరామ్: అదికాదు మమ్మీ! నాన్న తలకిందులుగా బురదలో పడ్డారు.




గాయపరచకూడదన్న సంగతి విస్మరించాడు. తను అతని భార్య... ఏం చేసినా పడుండే స్త్రీ... అంతే!

అక్కడ వేధింపులకి గురయిందీ...

యిక్కడ మనిషిగా విస్మరించబడిందీ... స్త్రీయే!

ఎవరు కోపాలు తెచ్చుకున్నా... ఎవరు కోపాలు తీర్చుకున్నా... అందుకు సమిధలయ్యేది స్త్రీలే... తనూ, హేమలతా... యింకొకరూ, మరింకొకరూ... రాత్రంతా కలతనిద్ర... తెల్లారి అతనెళ్ళిపోయాక తాపీగా పనులన్నీ చేసుకుంటూ ఆలోచించాను. స్పష్టమయిన కారణం బోధపడకపోయినా హేమలతని కలుసుకోవాలన్నది ఆ ఆలోచనల మొదలా చివరా నిలిచిన అంశం.

సత్యరాజుకి తెలిస్తే ఎలా స్పందిస్తాడో తెలీదు... తను వెళ్తే హేమలత మాట్లాడుతుందో లేదో తెలీదు.... కానీ కలవాలి.... అంతే!

తను గూడెం నుంచి వూళ్ళోకి నడిచి వస్తుంటే అందరూ వింతగా చూశారు. ఎపుడో తన పధ్నాలుగో ఏట ఆ యింట్లో తనని పనిమాని పించి టౌన్లో హాస్టల్లో చేర్పించాడు సత్యరాజు. అప్పటినుంచీ యిప్పటి వరకూ ఆ యింటి గుమ్మం తొక్కలేదు. అసలు అంతకుముందు మాత్రం గుమ్మం దాటనిచ్చింది ఎపుడు?.. దొడ్డిదోవ గుండా వెళ్ళి వాకిళ్ళు వూడ్చి అంట్లు తోమి... పశువుల కొట్టం శుభ్రం చేసి... యిట్లా బయటి పనులే... వుప్పూ, పప్పూ బాగు చెయ్యడంలాంటి పనులను కూడా బైటే చేయించే వారు.



వీధి గుమ్మం గుండా లోపలికి నడిచాను... కాలం బాగా మారిందన్న వూహలో వున్నాను నేను... కానీ ఆ మార్పు చాలా స్వల్పం అని వరండాలోకి వెళ్ళగానే తెలిసింది.

ముందుగా నన్ను చూసింది హేమలత వాళ్ళమ్మ విసురుగా తల తిప్పుకుని లోపలికి వెళ్ళి వాళ్ళాయన్నీ, కూతుర్నీ పిలుచుకొచ్చింది.

సత్యరాజు అనుచితంగా ప్రవర్తించాడని భావించినందుకో, మరెందుకో తను చాలా ముభావంగా వుంది.

వాళ్ళ నాన్న వచ్చి పడక్కుర్చీలో కూర్చుని ఎటో చూడసాగాడు.

ఓ నిమిషానికి "లోపలికి రా!..." వరండాలోకి పిల్చింది హేమలత.

"హేమా! ఆ చాప యిలా వెయ్యి... రా! కూర్చో!..." తన పడక్కుర్చీ ఎదురుగా చాప వేయించి కాళ్ళూపుతూ నాతో అన్నాడతను.

నా రెండు కాళ్ళనీ తన వీపు మీద మోస్తూ నన్ను నిటారుగా నిలబెడుతున్న ఈ భూమి మీద... కూర్చోడానికి మాత్రం నాకెందుకు సిగ్గు? కానీ వూగుతున్న అతని రెండు కాళ్ళూ..

ఎవరు కోపాలు తెచ్చుకున్నా... ఎవరు కోపాలు తీర్చుకున్నా... అందుకు సమిధలయ్యేది స్త్రీలే... తనూ, హేమలతా... యింకొకరూ, మరింకొకరూ... రాత్రంతా కలతనిద్ర... తెల్లారి అతనెళ్ళిపోయాక తాపీగా పనులన్నీ చేసుకుంటూ ఆలోచించాను. స్పష్టమయిన కారణం బోధపడకపోయినా హేమలతని కలుసుకోవాలన్నది ఆ ఆలోచనల మొదలా చివరా నిలిచిన అంశం.

వివక్ష తాలూకు అవశేషాలు... అవి నా ఎదురొమ్మును గుద్దు తున్నట్లుగా వున్నాయి. నేనలా నిలబడే వున్నాను.

"ఏవమ్మా! నీ మొగుడు చేస్తున్న పని బావుందా?... మేం బతికి చెడి మాపిల్లని వుద్యోగానికి పంపిస్తున్నాం తప్ప మీలా చెడి బతికిన రకాలం కాదు... మేవంతా అండగా నిలబడ్డాం కాబట్టి ధైర్యంగా నలుగురికీ చెప్పుకోగలిగింది..." హేమలత వాళ్ళమ్మ గట్టిగా అంది.

వెంటనే హేమలత అందుకుంది.

"అతనూ, నువ్వూ చిన్నపుడు మా యింట్లో పని చేసి వుండొచ్చు. అవుడెపుడూ మిమ్మల్ని అవమానించలేదు.... పైపెచ్చు నా బట్టలు కొత్తదనం పోకముందే నీకు కట్టుకోమని యిచ్చేదాన్ని.... క్లాసులో ఎవరూ నీ పక్కన కూర్చోకపోతే నేను కూర్చునేదాన్ని. నువ్వు నన్ను అంటుకున్నా నేనెపుడూ మైల పడ్డానని భావించలేదు... యింత 'వుదారంగా' నేనుంటే నాకే ఎసరు పెట్టాడు సత్యరాజు.

రాత్రి పదింటికి చెకింగులనీ ఆ ఆఫీసుకీ, ఈ ఆఫీసుకీ ఫైళ్ళు తెమ్మంటాడు. పదే పదే అతని ఆఫీసుకి రప్పించుకుంటాడు. అసలు అతని వుద్యోగస్థాయికి నాలాంటి వీడివోతో అన్నిసార్లు సమావేశమవ్వాల్సిన అవసరం లేదు. నేనన్నిసార్లు వచ్చి పోతుంటే రకరకాల కథలు ప్రచారమవుతున్నాయి. ఎదిరిస్తే మెమో యిస్తానని బెదిరిస్తున్నాడు. చాలా చిత్రవధ అనుభవించాను. అసలు నేనెందుకు యిదంతా భరించాలి?... అతనికి ఎన్నోసార్లు చెప్పినా మారకపోవడంతోనే ఈ చర్య చేపట్టాల్సి వచ్చింది. యిదంతా చూస్తుంటే అన్పిస్తోంది. ఎక్కడ వుంచాల్సిన వాళ్ళని అక్కడ వుంచకపోవడం మూలంగానే యిదంతా. అని...." చివరి మాటలు అక్కసుగా అంది హేమలత.

ఛెళ్ళున తగిలాయవి...

వాళ్ళు ముగ్గురూ సత్యరాజుని చాలాసేపు తిట్టాక భార్యగా నేనతన్ని కంట్రోల్ చేయకపోవడం మీదికి వెళ్ళింది సమస్య. చాలా సత్యాలు అవగతమయ్యాక తిరుగుమొహం పట్టాను.

"ఆ!.... సరోజా!...." హేమలత పిలిచింది.... వెనక్కి తిరిగాను...

"మీది ప్రేమవివాహం అనుకుంటాను..." అర్థోక్తిలో ఆపింది.

వెచ్చని గాలి మొహాన్ని చరిచినట్లనిపించినా తేరుకున్నాను.

"నేను వెళ్తున్న తోవలో కొన్ని గతుకులున్నాయి హేమా!.... కానీ తోవంతా అలా లేదు... నేను నడవడమూ మాననుౕ..." స్థిరంగా చెప్పి నడిచాను.

** ** **

నేను యింటికి వచ్చిన అరగంటకే సత్యరాజు నుంచి ఫోను. 'యింటికి వస్తున్నాను. యింట్లో వుండమని' చెప్పాడు.

అంత తొందరగా విషయం అతనికి చేరిపోవడం ఆశ్చర్యం అన్పించింది. జీపు దిగి వుద్రేకంగా వస్తున్నాడతను. నేను హాల్లో అలాగే కూర్చున్నాను. వచ్చి.... నా ఎదురుగా నిలబడ్డాడు.

అతని కళ్ళు ఎర్రబడి నమ్మకద్రోహిని చూసినట్లు వున్నాయి

"పేపర్ చూడగానే నాకూ అచ్చం యిలాగే అన్పించింది సత్యరాజూ" చెప్పాను...

"అసలు నిన్నిందులో కల్పించుకోవద్దని చెప్పాగా?...."

"ఎలా?... అలా ఎలా వుండాలి?... నాతో మాట్లాడే ప్రతిఒక్కరూ నేను నిన్ను ఆకట్టుకోకపోవడం మూలంగానే యిదంతా జరిగిందని అంటుంటే మన అనుబంధం యిలాంటిది కాదని చెప్పలేక... యిలా ఎందుకు జరుగుతుందో తెలీక... నలిగిపో..." నా మాటలు పూర్తి కాకుండానే అతను నన్ను చప్పున చుట్టుకుపోయాడు....

"అట్లా అనొద్దు..." అతని గొంతు గద్గదికంగా మారింది. మళ్ళీ అతనే "నాకెవరిమీదా మోజు.... వ్యామోహం లేవు. కానీ ఈ గుండెలో నిరంతరం ఓ మూల సెగ రగులుతూనే వుంది. పదిహేడేళ్ళ తెలిసీ తెలియని వయసులో హేమలతని పొరపాటున బస్‌లో తాకానని చెప్పి వూళ్ళో రైతులందరూ నన్ను పొలాల్లోకి లాక్కొచ్చి చావబాదుతుంటే ప్రాణాలు కాపాడుకోవడం కోసం చేలగట్లకి అడ్డంబడి పరుగులు తీసాను. వెంటాడి మరీ కొట్టారు. తలకి అడ్డు పెట్టుకున్న చేతులవేళ్ళు విరిగిపోయాయి." మధ్యందిన మార్తాండుడిలా వున్న అతను తన కుడిచేతిని చూసుకున్నాడు... చిటికెనవేలు వంకర తిరిగిపోయి వుంది.



"వంటి నిండా, మనసునిండా ఆ గాయాల ఆనవాళ్ళను మోస్తూ ఏం జరగనట్లు ఎలా వుండను?" ఆవేశంగా అంటున్నాడు...

అవన్నీ గుర్తొచ్చి మనసు రగిలిపోయినా సత్యరాజు ఏ వూబిలోకి దిగుతున్నాడో స్పష్టంగా తెలిసింది.

ఒకపుడు వాళ్ళు వాళ్ళ ఆయుధాన్ని ప్రయోగిస్తే...

ఇపుడు సత్యరాజు తనకి వున్న ఆయుధాన్ని ప్రయోగించాలనుకుంటున్నాడు.

అదే... అధికారం... పెత్తనం...

ఇకిపుడు... వాళ్ళకీ తనకీ ఏంటీ తేడా! కులపెత్తనమయినా, అధికార పెత్తనమయినా రెండూ దొడ్డిదోవలేగా!...

"అసలు పెత్తనం ఎంత భయంకరమైనదో అందరికంటే మనకి బాగా తెలుసు. ఎందుకంటే పెత్తనం కింద నలిగిపోయిన వాళ్ళం కాబట్టి. కానీ నువ్వూ దానికి లొంగిపోయావు. నీ చేతికి పెత్తనం రాగానే నీ విశ్వరూపం చూపిస్తున్నావు... పెత్తనం మీది మోజుని వదులుకోవడం ఎంత కష్టమో నిన్ను చూస్తేనే బాగా తెలుస్తోంది..." వూపిరి తీసుకోడానికి ఆగాను.

సత్యరాజు అవమానంగా తలదించుకుని... "హేమలత విషయంలో నా ప్రవర్తనకి నాకో బలమైన కారణముంది. అది తప్పో ఒప్పో కానీ... కానీ నేను యింకెవరి పట్ల పెత్తనం చూపించాను? నీతో సహా చాలామంది ఆడవాళ్ళ కష్టాల గురించి ఏం చెయ్యాలా అన్న తపనతో ఆలోచిస్తూనే వుంటాను..." ఆవేశంగా అన్నాడు.

"నువ్వు ఆలోచించలేదు సత్యరాజు!...దళితులనీ, పీడితులనీ నువ్వు సభలకీ, సమావేశాలకీ వెళ్ళినపుడు అక్కడ మగాళ్ళెక్కువ. స్త్రీలు తక్కువ వుండటంలోని మూలాలు ఆలోచించలేదు....

నిన్నవమానించిన వాళ్ళందరినీ బండబూతులు తిడుతున్నపుడు, ఆ తిట్లలోనూ ఆడవాళ్ళని అవమానించడం వుందని' నేనభ్యంతరం చెపితే 'నా పల్లె మూలాలు' అని నువ్వు మురిసిపోయావే తప్ప ఆలోచించలేదు.

నువ్వు పీడితుల గురించి ఆలోచించావు... నిజమే!... కానీ నీ దృష్టిలో మనిషి అంటే మగాడు... అంతే తప్ప ఈ సృష్టిలో జంతువు కన్నా హీనమయిన బతుకు ఎవరిదో గుర్తించలేకపోయావు.

ఇక నేను... నాలాంటి వాళ్ళం... యింట్లో మీ పెత్తనాలతో బయట కులం పెత్తనాలతో తల్లడిల్లిపోతున్నాం..."

సత్యరాజు విభ్రాంతిగా నన్ను చూస్తున్నాడు... అంతేకాదు... అతనిలో గడ్డకట్టినదేదో కరుగుతున్న భావం కన్పిస్తోంది....

"ఎవరో చేసిన గాయాలకి యింకెవరినో లక్ష్యంగా చేసుకుని వేధించిన సత్యరాజుకిపుడు రాజకీయం బాగా తెలుసుకాబట్టి ఈ ఆరోపణల నుంచి బయట పడిపోవచ్చు.

ఇంతవరకూ మనపట్ల 'వుదారంగా' వ్యవహరించిన హేమలత యిక నుంచీ 'ఎక్కడ వుంచాల్సిన వాళ్ళని అక్కడే వుంచడం' మీద విశ్వాసం పెంచుకుని ఈ ఒక్కసారికీ రాజీ పడొచ్చు.

కానీ మనిద్దరం... ప్రేమికులం... జీవితాంతం కలిసి నడవాల్సిన సహచరులం...మన మధ్య పెత్తనాల సమస్య రావడం బాధాకరం... నేనెలా రాజీపడాలి? భర్త ఏం చేసినా నోరు మూసుకునే సరోజ... వ్యక్తిత్వంలేని సరోజ, హృదయంలేని సరోజ, వట్టి శరీరం మాత్రమే కలిగిన సరోజ... నీకు చాలా?..."

సత్యరాజు భరించలేనట్లు చూసి నా ఒళ్ళో తలదాచుకున్నాడు....

"చాలా తప్పు చేశాను..." అస్పష్టంగా అన్నాడు.

"తెలుస్తోందా?..." ఆత్మీయంగా అన్నాను.

"వూ!... అర్థం చేసుకుంటాను. యింకొంచెం అవగాహనతో వుంటాను..." తల్లి ముందు తప్పు ఒప్పుకున్న పిల్లాడిలా వున్నాడు సత్యరాజు.

నాకు తెలుసు. అతను గొప్ప సాహసి. మారడంలో కూడా!... కొత్తదాడుల్ని ఎదిరిస్తూ పాత గాయాల్ని క్షమించడానికి సిద్ధపడినవాడు సాహసే కదా! ■

## ధర్మం

"ధర్మం చేయండి బాబూ" అని అడిగాడు రోడ్డు మీద వెళుతున్న అప్పారావును ఒక ముష్టివాడు.

అప్పారావు జేబులోంచి పదిపైసలు తీసి ఇవ్వబోయాడు. అదిచూసిన ముష్టివాడు "నేను ముష్టివాళ్ళ సంఘానికి అధ్యక్షుడుని రూపాయికి ఒక పైసా తక్కువ ఇచ్చినా తీసుకోను. మా సంఘం నిబంధన అది".

"నేను పిసినారి సంఘానికి అధ్యక్షుడిని. పదిపైసలుకంటే ఎక్కువ ఇవ్వడాన్ని మా సంఘం ఒప్పుకోదు" అన్నాడు అప్పారావు.

# మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే చాప్లిన్ చిత్రాలు



**హా**స్యంలో ప్రతిఫలించే జీవన విషాదాన్ని వెండితెరకి ఎక్కించి మరపురాని చిత్రాలెన్నిటినో చార్లీ చాప్లిన్ నిర్మించారు. వాటిని మళ్ళీమళ్ళీ చూడాలనుకోని ప్రేక్షకులు ఉండరు. ప్రపంచంలోని సకల దేశాల ప్రజలు ఆయన చిత్రాల్ని చూడాలనుకుంటారు. హాస్యనటునిగా ప్రపంచ ప్రఖ్యాతి చెందిన చార్లీ చాప్లిన్ జయంతి నేడు. 16 ఏప్రిల్ 1889లో జన్మించారు. ఈయన నటించిన చిత్రాల్లో హాస్యపు తెరల వెనుక జీవన విషాదం తొంగి చూస్తూ ఉంటుంది. హాలీవుడ్‌కు రూపురేఖలు దిద్దిన వారిలో ఒకరు. జన్మతః బ్రిటిష్ వాడయినప్పటికీ ఆయన ప్రతిభను అమెరికా గుర్తించి గౌరవించింది. కానీ తర్వాత 1952 ప్రాంతంలో అమెరికాను వదిలిపెట్టి స్విట్జర్లాండ్‌లో స్థిరపడవలసి వచ్చింది. పెట్టుబడిదారీ సమాజపు యాంత్రిక నాగరికతలో సామాన్య మానవుని ఆవేదనను తన సినిమాల్లో అంతర్లీనంగా ప్రదర్శించారు. కిడ్, లైమ్‌లైట్, సిటీ లైట్స్, ది గ్రేట్ డిక్టేటర్, మోడర్న్‌టైమ్స్ మొదలయిన ప్రసిద్ధమైన చిత్రాల్ని నిర్మించారు. ఆయన తరహా హాస్యాన్ని అనుకరించడానికి ఎందరో ప్రయత్నించారు. కాగా, హాస్యం ద్వారా కేవలం నవ్వు పుట్టించడమే కాదు కరుణ రసాత్మక ఉద్వేగాన్ని కూడా ప్రోది చేయవచ్చని చార్లీ చాప్లిన్ నిరూపించారు. ■